# సమగ్ర భూమి అభివృద్ధి పథకం

# మార్గదర్శక సూత్రాలపై శిక్షణ మాడ్యూల్



రూపకల్పన - **వాసన్**


కమిషనర్, గ్రామాణాభివృద్ధి శాఖ
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



వాసన్
12-13-452, వీధి నెం.1, తార్నాక,
సికింద్రాబాదు- 500 017
ఫోన్: 27015295 / 27015296

# శిక్షణ షెడ్యూలు

**మొదటిరోజు**

| సెషన్ | విషయం | సమయం |
|---|---|---|
| 1 | శిక్షణార్ధుల పరిచయం<br>కార్యక్రమ ఉద్దేశాలు<br>పాటించాల్సిన నియమాలు, బాధ్యతలు | 1 గంట |
| 2 | ఎసైన్డ్ భూముల చరిత్ర<br>సమగ్ర భూ అభివృద్ధి పథకం ఆవశ్యకత | 1 గంట |
| 3 | సమగ్ర భూమి అభివృద్ధి పథకం యొక్క మూల సూత్రాలు<br>ఉద్దేశాలు, అంతిమ ఫలితాలు | 1 గంట |
| 4 | ఎసైన్డ్ భూములు - వాటి సమస్యలు - చేయదగిన పనులు<br>మూల్యాంకనం | 2 గంటలు<br>20 నిమిషాలు |
| రెండవ రోజు | | |
| | మొదటి రోజు రివ్యూ | 30 నిమిషాలు |
| 5 | ఎసైన్డ్ భూముల అభివృద్ధి - అనుభవాలు | 2 గంటలు |
| 6<br><br>అ.<br>ఆ. | ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ సైకిల్<br>**విషయాంశం - 1**<br>అవసరమైన భూములను, గ్రూపులు ఎంపిక<br>గ్రూపుల నిర్మాణం - శక్తి సామర్థ్యాలు | గంట |
| <br>ఇ. | **విషయాంశం - 2**<br>ప్రణాళిక దశలు | 45 నిమిషాలు |
| | రెండవ రోజు మూల్యాంకనం | 20 నిమిషాలు |
| మూడవరోజు | | |
| | రెండవ రోజు రివ్యూ | 30 నిమిషాలు |
| ఈ.<br>ఉ.<br>ఊ. | జీవనోపాధుల విశ్లేషణ<br>ఊహత్మక విశ్లేషణ - జెండర్ దృక్పథం<br>రైతువారీ ప్రణాళిక | గంట |
| 7 | అమలు దశలో కూలి ప్రణాళిక తయారి | 30 నిమిషాలు |
| 8 | వ్యవస్థాగత ఏర్పాట్లు పాత్రలు, బాధ్యతలు | 45 నిమిషాలు |
| | మూడవ రోజు మూల్యాంకనం | 30 నిమిషాలు |
| నాలుగవ రోజు | | |
| | మూడవ రోజు రివ్యూ | 30 నిమిషాలు |
| 9 | సమగ్ర భూమి అభివృద్ధి పథకంలో చేయదగినవి చేయకూడనివి | 1 గంట |
| 10 | సమగ్ర భూమి అభివృద్ధి పథకంలో నిధుల వినియోగం | 1 గంట |
| 11 | సమీకరణ, ఫీడ్‌బ్యాక్, ముగింపు | 1 గంట |

# సమగ్ర భూ అభివృద్ధి పథకం

# మార్గదర్శక సూత్రాలపై అవగాహన శిక్షణ మాడ్యూల్

**లక్ష్యం:**

1 ప్రాజెక్టు యాజమాన్య సంస్థలు, ఫెసిలిటేటింగ్ సంస్థల ప్రతినిధులకు సమగ్ర భూమి అభివృద్ధి పథకం యొక్క లక్ష్యం, ఉద్దేశాలు, అమలు పక్రియను తెలియచేయటం

2 మార్గదర్శక సూత్రాలపై అవగాహన కల్పించడం

3 సమగ్ర భూమి అభివృద్ధి పథకంలో వ్యవస్థాగత ఏర్పాట్లు బాధ్యతలపై అవగాహన

**ఉద్దేశాలు:**

1 సమగ్ర భూమి అభివృద్ధి పథకం మార్గదర్శక సూత్రాల గురించి తెలుసుకుంటారు.

2 అసైన్డ్ భూములు వాటిపై ఆధారపడిన కుటుంబాల స్థితిగతులను అర్థం చేసుకొనే విధానం తెలుసుకుంటారు

3 వర్షాధార వ్యవసాయ విధానం, సమస్యలు, అనుభవాలపై అవగాహన పెంపొంచుకుంటారు

4 కార్యక్రమాన్ని దశల వారీగా అమలు చేసే పక్రియను తెలుసుకుంటారు.

**ఎవరికి: ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ప్రతినిధులకు, ప్రాజెక్టు ఫెసిలిటేషన్ బృందం సభ్యులకు**

**ఎన్ని రోజులు: 4 రోజులు**

## సెషన్ - 1

**విషయం:** **శిక్షణార్థుల పరిచయం, శిక్షణ ఉద్దేశాలు, బాధ్యతలు**

**ఉద్దేశం: ఒకరితో ఒకరు కలిసి మెలసి స్నేహపూరిత వాతావరణం కల్పించటం, కార్యక్రమ ఉద్దేశ్యాలు అర్థం చేసుకోవటం,**

**పద్ధతి: ఆట, వివరణ**

**సమయం: 1 గంట**

**కావలసిన మెటీరియల్: రక రకాల పూలు, ఆకులు, చార్టులు, మార్కర్లు, ( ఎంచుకున్న పద్ధతిని బట్టి)**

**ఉదా: ఆట వివరణ:**

* అందరిని గుండ్రంగా తిరుగుతూ హాలులో వున్న వస్తువులను తాకమని చెప్పాలి
* నవ్వు ముఖంతో ఒకరితో ఒకరు కరచాలనం చేయమనాలి
* తరువాత ఒకరితో ఒకరు వ్యక్తిగత విషయాలు పంచుకోమనాలి
* అందరిని ఎవరి సీటల్లో వాళ్ళు కూర్చున్న తరువాత ముందుగా ఏర్పాటు చేసుకున్న పువ్వులను అందరికి ఒక్కొక్కటి ఇచ్చి వారిని హాలు మధ్యకు వచ్చి వారి గురించి పరిచయం చేసుకుంటూ ఈ శిక్షణ

కార్యక్రమంలో ఏదైనా రెండు గుణాలు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తానని ఆ రెండు గుణాలు ఏమిటో అన్నది చెప్పి వారి చేతిలోని పూవును అక్కడ పెట్టి వెళ్ళమని చెప్పాలి.

* అలా అందరు పరిచయం చేసుకున్న తరువాత ఆ పూలన్నింటిని కలిపి ఒక ఆకారంగా చేయమని ఫెసిలిటేటర్ చెప్పాలి.

  తరువాత శిక్షణ ఉద్దేశాల గురించి తెలియ చేయాలి

* శిక్షణలో పరిచయం చేయవలసిన బాధ్యతలు చార్టుపై రాసి పెట్టి అందరికి బాధ్యతలు ఇవ్వాలి ఉదా: రిపోర్టింగ్, ఇవాల్యువేషన్, లాజిస్టిక్స్ మొదలైనవి
* సభ్యులకు 5రోజుల షెడ్యూలు గురించి తెలియ చేయాలి
* పై విషయాన్ని ఒకసారి సమీకరణ చేసి సెషన్ ముగించాలి
* శిక్షణా కార్యక్రమంలో నియమాలు ఏర్పాటు చేయాలి

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:**

ఫెసిలిటేటర్ కార్యక్రమం ప్రారంభానికి కావలసినవన్ని ముందుగానే ఏర్పాటు చేసుకోవాలి

## సెషన్ - 2

**విషయం:** **ఎసైన్డ్ భూముల చరిత్ర, స్వభావం, సమగ్ర భూ అభివృద్ధి పథకం ఆవశ్యకత**

**ఉద్దేశం:** **ఎసైన్డ్ భూముల చరిత్ర గురించి తెలియచేయడం**

**పద్ధతి:** **లెక్చర్, అనుభవజ్ఞుల ద్వారా**

**సమయం:** **1గంట**

**కావలసిన మెటీరియల్:** **చార్టులు, మార్కర్లు**

**రీడింగ్ మెటిరియల్:** **ఎసైన్డ్ భూముల చరిత్ర - సమస్యల పై నోటు**

**ప్రక్రియ:**

* **అనుభవజ్ఞులైన వ్యక్తులను పిలిచి ఎసైన్డ్ భూముల చరిత్ర గురించి తెలియచేయాలి**
* సభ్యులకు వచ్చిన అనుమానాలను వారి ద్వారానే సమాధానాలు ఇప్పించాలి
* సభ్యులందరికి ఎసైన్డ్ భూములు - చరిత్ర నోట్ ఇవ్వాలి
* తరువాత ఫెసిలిటేటర్ సమగ్ర భూ అభివృద్ధి కార్యక్రమ ఆవశ్యకతను వివరించి ఏ ఉద్దేశాలతో ఈ కార్యక్రమం మొదలుపెట్టారు అన్న విషయానికి సంబంధించిన నోట్ అందరికి ఇచ్చి సెషన్ ముగించాలి

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:**

* అనుభవజ్ఞులైన రిసోర్స్‌పర్సన్స్‌ను ముందుగానే ఎంపిక చేసి పెట్టుకోవాలి
* రీడింగ్ మెటీరియల్ ముందుగా తయారు చేసి పెట్టుకోవాలి

## సెషన్ - 3

**విషయం:** సమగ్ర భూమి అభివృద్ధి పథకం యొక్క మూల సూత్రాలు, ఉద్దేశాలు, అంతిమ ఫలితాలు

**ఉద్దేశం:** సిఎల్‌డిపి మూల సూత్రాలు, ఉద్దేశాలు, అంతిమ ఫలితాలు తెలియచేయడం

**పద్ధతి:** లెక్చర్

**సమయం:** 1 గంట

**కావలసిన మెటీరియల్:** చార్టు పేపర్లు, మార్కర్లు, టేపు, మూల సూత్రాలు, ఉద్దేశాలు, అంతిమ ఫలితాలు విడివిడిగా చార్టుపై రాసుకొని ఉంచుకోవాలి

**రీడింగ్ మెటీరియల్:** మూల సూత్రాలు, ఉద్దేశాలు, అంతిమ ఫలితాలు కలిగిన బ్రోచర్

**ప్రక్రియ:**

* ఒక్కొక్క అంశానికి సంబంధించిన చార్టును చూపిస్తూ వాటి గురించి వివరించాలి
* మూల సూత్రాలు, ఉద్దేశాలు, అంతిమ ఫలితాలు మూడింటిని ఒకదాని తరువాత మరొకటి వివరించాలి
* ఒక్కొక్క చార్టు వివరించిన తరువాత వాటిలో ఉన్న ముఖ్యాంశాన్ని విశదీకరించాలి
* ఫెసిలిటేటర్ అన్నింటిని వివరించిన తరువాత మూల సూత్రాలను, ఉద్దేశాలను, అంతిమ ఫలితాలను ప్రశ్నల ద్వారా శిక్షణార్థుల ద్వారా జవాబులు రాబట్టాలి.

**ముఖ్య ప్రశ్నలు:**

1 ఉద్దేశాలు, అంతిమ ఫలితాలు ఏమిటి?

2 మూల సూత్రాలు ఏమిటి?

## సెషన్ - 4

**విషయం:** ఎసైన్డ్ భూములు, వాటి సమస్యలు, చేయదగిన పనులు, పరిస్థితుల విశ్లేషణ

**ఉద్దేశం:** ఎసైన్డ్ భూములలోని సమస్యలు తెలుసుకొనుట, ఎసైన్డ్ భూములు వాటిపై ఆధారపడ్డ కుటుంబాల పరిస్థితుల అవగాహన

**సమస్యలు, పరిష్కారానికి అవకాశమున్న పనులు గురించి అవగాహన కల్పించటం**

**విషయాంశాలు:** ఎసైన్డ్ భూములు ఆధారపడిన కుటుంబాల స్థితిగతులు,

**పద్ధతి:** చిన్నగ్రూపుచర్చ

**కావలసిన మెటీరియల్:** చార్టులు, మార్కర్లు, టేపు

**రీడింగ్ మెటీరియల్:** ఎసైన్డ్ భూముల లక్షణాలు, సమస్యలు, చేయదగిన పనులపై నోట్

**సమయం:** 1గంట

**ప్రక్రియ:**

* సభ్యులను నాలుగు చిన్న గ్రూపులుగా విభజించాలి
* చిన్న గ్రూపులకు చర్చ చేయటానికి టాస్క్ ఇవ్వాలి

**టాస్క్:** ఎసైన్డ్ భూముల స్థితిగతులు గురించి మొదటి రెండు గ్రూపులు గురించి చర్చ చేయమనాలి

* ఎసైన్డ్ భూములపై ఆధారపడిన కుటుంబాల ఆర్థిక సామాజిక పరిస్థితుల గురించి చర్చ చేయమని, మిగతా రెండు గ్రూపులకు చెప్పాలి
* చర్చల అనంతరం ప్రజంటేషన్ చేయించాలి
* ప్రజంటేషన్ అనంతరం ఈ కింది విధంగా క్రోడీకరించాలి
* అనేక పరిస్థితుల ప్రభావం వల్ల, రకరకాల కారణాల వల్ల ఎసైన్డ్ భూములు అభివృద్ధికి నోచుకోలేదు
* ఎసైన్డ్ భూములకు, వాటిపై ఆధారపడ్డవారికి కొన్ని ప్రత్యేక లక్షణాలు ఉన్నాయి. భూముల అభివృద్ధి క్రమంలో వీటిని పరిగణనలోకి తీసుకోవాలి.

ఆ కుటుంబాల ఆశలు, ఆశయాలు, అప్పులు, ఆస్తులు, ఆలోచన, అవసరాలు, అవకాశాలు, అనుభవం, నైపుణ్యంపై ఆధారపడి ఆసైన్డ్ భూమి ఉపయోగం జరుగుతుంది. ఆ ప్రక్రియకు కొన్ని అడ్డంకులు, ఇబ్బందులు ఎదురవుతాయి. వాటిని అధిగమించడం ఒక ముఖ్యమైన అవసరం. అప్పుడే ఆ భూమి నుండి వారి శ్రమకి తగిన ఫలితం వస్తుంది.

## వనరుల మీద కేంద్రీకృతమైన అభివృద్ధి

## కుటుంబం మీద కేంద్రీకృతమైన అభివృద్ధి

కేవలం వనరుల మీదనే ఆధారపడి చేసే ప్రణాళికలు చాలామట్టుకు కుటుంబాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవు. కనీస అవసరాలు, సమస్యలు తీరవు. వనరులతో పాటు కుటుంబాల పరిస్థితులు, అవసరాలు పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి ప్రణాళికలు చేయాలి.

**ముఖ్యప్రశ్నలు:**

1 ఎసైన్డ్ భూముల లక్షణాలు ఏమిటి?

2 ఎసైన్డ్ భూములపై ఆధారపడిన కుటుంబాల జీవనోపాధులు ఏమిటి?

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:**

* ఎసైన్డ్ భూముల లక్షణాలు గురించి తెలిసి వుండాలి
* చర్చలలో అందరిని పాల్గొనేలా చేయాలి

## సెషన్ -5

**విషయం:** **ఎసైన్డ్ భూముల అభివృద్ధి - అనుభవాలు**

**ఉద్దేశం:** **ఎసైన్డ్ భూముల అభివృద్ధి, వాటి అనుభవాల గురించి తెలుసుకోవటం**

**సమయం:** **2 గంటలు**

**పద్ధతి:** **కేస్‌స్టడీ చర్చ**

**కావలసిన మెటీరియల్:** **చార్టులు, మార్కర్లు**

**రీడింగ్ మెటీరియల్:** **విజయం సాధించిన రైతుల కేస్‌స్టడీ కాపీలు (పేదల చెలకల్లో బతుకు మొలకలు')**

**ప్రక్రియ:**

* సభ్యులను నాలుగు చిన్న గ్రూపులుగా చేసి ఒక్కొక్క గ్రూపుకి ఒక్కొక్క కేస్‌స్టడీ ఇచ్చి చదివి, కేస్‌స్టడీలో ప్రక్రియ ఏమి తెలుసుకున్నారు, జీవనోపాధులలో వచ్చిన మార్పులు ఏమిటన్నది చదివి ప్రజంట్ చేయమని చెప్పాలి. ప్రజంటేషన్స్ అనంతరం ఈ కింది ప్రశ్నలతో చర్చ చేయాలి.

**ముఖ్య ప్రశ్నలు:**

1 ఎసైన్డ్ భూమిలో ఏ పని ముందు జరిగింది, ఏ పని తరువాత జరిగింది, ఎందుకు?

2 ఎసైన్డ్ భూమి అభివృద్ధి కాక ముందు, అభివృద్ధి అయిన తరువాత జీవనోపాధులు (ఆస్తులు, పనులు, నైపుణ్యాలు) ఏవిధంగా వున్నాయి?

3 వారి భూములు, వారి జీవితాలు అభివృద్ధి కావటానికి ఏ కార్యక్రమాలు దోహదపడ్డాయి?

**ఫెసిలిటేటర్‌కి సూచనలు:**

చర్చల అనంతరం సెషన్ మొత్తాన్ని ఈ కింది అంశాలు వచ్చే విధంగా సమీకరణ చేసి సెషన్ ముగించాలి.

ఎసైన్డ్ భూమి అభివృద్ధిలో భూమిని బాగు చేసుకోవడం, ఆ భూమిని సారవంతం చేసుకొని పచ్చదనంతో నింపాలి. ఆ దశలలో కుటుంబం గడవటానికి కూలీ ఆధారం. తరువాత పంటలు పండించుకోవడం, పశువుల పెంచుకోవడంతో కుటుంబానికి మరి కొంత ఆధారం దొరుకుతుంది. ఆ తరువాత అవకాశాన్ని బట్టి నీటి సౌకర్యాలు ఏర్పాటు చేసుకొని మరింత సాగు చేసుకొని అభివృద్ధి సాధించగల్గుతారు.




## సెషన్ - 6

**విషయం:** **ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ సైకిల్**

**ఉద్దేశం:** **ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ సైకిల్ అర్థం చేసుకోవటం**

**విషయాంశాలు:**

* **సమగ్ర భూ అభివృద్ధి పథకంలో భూములను, కుటుంబాలు గుర్తించడం**
* **గ్రూపుల నిర్మాణం - శక్తి సామర్థ్యాలు పెంపొందించటం**
* **ప్రణాళిక దశలు**

* జీవనోపాధుల విశ్లేషణ
* గ్రూపు నిర్ణయాలు - వ్యూహాత్మక అవకాశాలు
* రైతు వారి ప్రణాళిక
* ప్రణాళికల క్రోడీకరణ

## విషయాంశం -1

అ. భూములను - గ్రూపులను ఎంపిక చేయడం

ఆ. గ్రూపుల నిర్మాణం - శక్తి సామర్థ్యాలు పెంపొందించటం

**పద్ధతి:** కేస్‌స్టడీ, విజువలైజ్ చేయటం (కొత్తపల్లి కేస్‌స్టడీ)

**సమయం:** గంటన్నర

**కావలసిన మెటీరియల్:** మార్కర్లు, చార్టులు

**రీడింగ్ మెటీరియల్:** కేస్‌స్టడీ కాపీలు

**ప్రక్రియ:**

* సభ్యులను 3 లేక 4 చిన్న గ్రూపులుగా చేసి అన్ని గ్రూపుల వారికి కొత్తపల్లి కేస్‌స్టడీ 1 ఇచ్చిఆ కేస్‌స్టడీలో గమనించిన అంశాలను, సమగ్ర భూ అభివృద్ధి పథకం వస్తే ఏం చేయాలి అనే ప్రశ్నలతో సమాధానం రాబట్టాలి.
* తరువాత కొత్త పల్లి కేస్‌స్టడీ 2 ఇచ్చి వాటిలో గమనించిన అంశాలను గుర్తించి కేస్‌స్టడీ 1 విశ్లేషణను కేస్‌స్టడీ 2 విశ్లేషణతో సరిచూసుకోమనాలి.
* గ్రూపు నిర్మాణ ప్రక్రియ, గ్రూపు శక్తి సామర్థ్య అంశాలను ఈ కింది విధంగా వివరించాలి

### గ్రూపు నిర్మాణ ప్రక్రియ

* ఎసైన్డ్ భూములు గుర్తించాలి
* భూములపై ఆధారపడిన కుటుంబాలను గుర్తించాలి
* గుర్తించిన సభ్యులు ఏ సంఘంలో సభ్యులుగా వున్నారో తెలుసుకోవాలి
* ఈ సభ్యులందరిని సిఐజిగా ఏర్పాటు చేయాలి
* స్త్రీలు, పురుషులు కలిసి సంఘంలో సభ్యులుగా ఉంటారు

### గ్రూపు శక్తిసామర్థ్యాల పెంపుదల

* సంఘానికి లక్ష్యం, నియమాలు, ఉద్దేశాలు, పేరు, పుస్తకాలు, నాయకులు ఏర్పాటు చేసుకోవాలి
* సమావేశం స్థలం, సమయం, తేదీ, ఎజెండా నిర్ణయించుకోవాలి
* పైన పేర్కొన్న అంశాలతో గ్రూపు నిర్మాణ ప్రక్రియ గురించి తెలియచేయాలి
* గ్రూపు సభ్యుల శక్తి సామర్థ్యాలు గుర్తించి, వారికి కావలసిన శిక్షణలు, సందర్శన యాత్రలు వారికి అనువైన సమయంలో ప్రణాళిక చేసుకొని వారి శక్తి సామర్థ్యాలు పెంపొందించాలి
* వారి శక్తి సామర్థ్యాలు నిరంతరం పెంపొందించే విధంగా సంఘానికి పారా కార్యకర్తలను నియమించుకోవాలి

* ఉమ్మడి ప్రయోజన బృందం (సిఐజి), స్వయం సహాయక బృందం (ఎస్‌హెచ్‌జి), వినియోగదారుల బృందాల(యుజి)కు గల పోలికలను, సిఐజి నిర్మాణం పనితీరు గురించి ఈ కింది విధంగా వివరించాలి.
* సిఐజి సభ్యులు (ఎసైన్డ్ భూమి ఉన్నవారు) ఎస్‌హెచ్‌జిల వలే పొదుపు, అప్పులు చేస్తూ వుంటారు. యుజి వలె అభివృద్ధి యాజమాన్యం చేస్తుంటారు

| | ఎస్‌హెచ్‌జి | యుజి | సిఐజి |
|---|---|---|---|
| పొదుపు | ✔ | ✖ | ✔ |
| అప్పులు | ✔ | ✖ | ✔ |
| అభివృద్ధి | ✖ | ✔ | ✔ |
| యాజమాన్యం | ✖ | ✔ | ✔ |

(వనరుల యాజమాన్యం)

**ఎస్‌హెచ్‌జి** ⟶ **యుజి**

(ఆర్థిక సంబంధమైన అంశాలు)

**యుజి** ⟶ **సిఐజి**

(నిరంతర అభివృద్ధి, జీవనోపాధుల పెంపుదల)

సిఐజి గ్రూపులు గురించి వివరిస్తూ స్థానిక పరిస్థితులు, అవసరాలు, అవకాశాలను బట్టి గ్రూపు పనిచేస్తుందని ఈ కింది ప్రశ్నలకు సమాధానాలు స్థానికంగానే ఆలోచించాలని చెప్పి సెషన్ ముగించాలి.

❖ స్త్రీ, పురుషులు ఒకే సంఘంలో ఉంటే ఆ సంఘాలు ఎలా వుంటాయి?
❖ అంతకుముందే వేరే పొదుపు సంఘంలో ఉంటే సిఐజిలు పొదుపు చేయాలా?
❖ భార్య భర్తలు ఒకే సంఘంలో ఉంటే ఇద్దరు పొదుపు చేయాలా?
❖ సిఐజిలకు పొదుపు అవసరమా?
❖ గ్రూపులు ఎప్పుడు సుస్థిరమైన సంస్థలుగా తయారవుతాయి?

**ముఖ్య ప్రశ్నలు:**

1 ఎవరెవరు సిఐజిలో సభ్యులుగా ఉంటారు

2 గ్రూపు నిర్మాణ ప్రక్రియలోని అంశాలు ఏమిటి?

3 గ్రూపుకి ఉండాల్సిన లక్షణాలు ఏమిటి?

పై ప్రశ్నలతో సభ్యులందరిని ఒకసారి చర్చ చేసి అందరికి అర్థమైంది, లేనిది తెలుసుకొని విషయాన్ని ముగించాలి.

## విషయాంశం - 2

**ఇ. ప్రణాళికా దశలు**

**ఉద్దేశం:** **భూమి అభివృద్ధి ప్రణాళికలో వివిధ దశలు, వాటి క్రమం అర్థం చేసుకోవడం**

**పద్ధతి:** **జంబుల్‌గేమ్**

**సమయం:** **45 నిమిషాలు**

**కావలసిన మెటీరియల్:** **చార్టులు, మార్కర్లు, టేపు, జంబుల్‌సెట్స్,**

**రీడింగ్ మెటీరియల్:** **సిఎల్‌డిపిలో ప్రణాళిక దశ బ్రోచర్**

**ప్రక్రియ:**

* గ్రూపు సభ్యులను చిన్న గ్రూపులుగా చేసి జంబుల్‌గేమ్ సెట్స్ ఒక్కొక్క గ్రూపుకి ఒక్కొక్క సెట్ ఇవ్వాలి
* ఒక్కొక్క గ్రూపుకు 30 నిమిషాలు సమయం కేటాయించి వాటిని వర్గీకరణ చేయమని చెప్పాలి. ఉదా: భూమి, కుటుంబం, జీవనోపాధుల విశ్లేషణ ఇబ్బందులపై అవగాహన, వ్యూహాత్మక విశ్లేషణ, రైతు వారీ ప్రణళిక, ప్రణాళికల క్రోడీకరణ ఈవిధంగా నాలుగు రకాల వర్గీకరణ ప్రణాళికలు వచ్చే విధంగా చూడాలి.

**ముఖ్య ప్రశ్నలు:**

1 ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ (ప్రణాళికలు) నాలుగు దశలుగా వర్గీకరించారా?

2 ఒక్కొక్క దశలో ఏమేమి అంశాలు వుంటాయి?

**ఈ. జీవనోపాధుల విశ్లేషణ**

**పద్ధతి:** **సంగాపూర్ సామాజిక పటం కేస్‌స్టడీ విశ్లేషణ**

**సమయం:** **గంట**

**కావలసిన మెటీరియల్:** **సంగాపూర్ సామాజిక చిత్ర పటం**

**రీడింగ్ మెటీరియల్:** **ఏమీలేదు**

**ప్రక్రియ:**

* ముందుగా చిత్ర పటాన్ని తయారు చేసుకోవాలి (సోషల్‌మ్యాప్) చిత్ర పటంలో ఇళ్ళు, వ్యక్తులు, రకరకాల పనివాళ్ళు, రకరకాల భూములు, పశువులు, చేతి వృత్తివాళ్ళు, వివిధ కులాల వారు, పశువుల వివరాలు అన్ని వచ్చే విధంగా చూసుకోవాలి.
* చిత్ర పటాన్ని నాలుగు గ్రూపులలో ఇచ్చి చిత్ర పటంలో గమనించిన వనరులు, వ్యక్తులు వాటి సంఖ్యను వివరించాలి. వివరణ తరువాత ప్రజంటేషన్స్ చేయమనాలి.
* ఫెసిలిటేటర్ గ్రూపుల ప్రజంటేషన్స్ అయిన తరువాత జీవనోపాధుల విశ్లేషణ బుక్‌లెట్ ఇచ్చి సోషల్‌మ్యాప్ ఆధారంగా తక్కువ సమయంలో ఒకేసారి జీవనోపాధుల విశ్లేషణ బుక్‌లెట్ పూర్తిచేయగలిగే అంశాలను విపులంగా వివరించాలి.

**ముఖ్య ప్రశ్నలు:**

* వివిధ రకాల కుటుంబాలు, ఆస్తులు, పశు సంపద స్థిర ఆస్తుల వివరాలను తెలుసుకున్నారా?
* ఈ పథకంపై ఆధారపడిన కుటుంబాలకు తిండి, పశువులకు గడ్డి, కట్టెలు అందుతున్నాయా?
* భూముల మీద ఆధారపడిన జీవనోపాధుల పరిస్థితిని గుర్తించారా?
* జీవనోపాధుల విశ్లేషణ బుక్‌లెట్‌ను పూర్తి చేసే విధానం తెలుసుకున్నారా?

పై ప్రశ్నలన్నింటితో గ్రూపు సభ్యులతో చర్చించి జీవనోపాధుల విశ్లేషణ గురించి పూర్తి అర్థం చేసుకున్నారా లేదా అని తెలుసుకొని సెషన్ ముగించాలి.

**ఉ. వ్యూహాత్మక అవకాశాలు - జెండర్ దృక్పథం**

**పద్ధతి: పరకాల పరంధామయ్య పత్తిపంట, మణెమ్మ మెట్ట పంట కేస్‌స్టడీ విశ్లేషణ**

**సమయం: 1గంట**

**ప్రక్రియ:**

గ్రూపు సభ్యులను నాలుగు గ్రూపులుగా చేసి ఒక్కొక్క గ్రూపుకు కేస్‌స్టడీలు ఇచ్చి రెండు రెండు గ్రూపులు ఒక్కొక్క కేస్‌స్టడీని చదివి విశ్లేషణ చేయమని చెప్పాలి. 30 నిమిషాలు సమయం కేటాయించి చర్చల అనంతరం ప్రజంటేషన్స్ చేయమనాలి

**విశ్లేషణ ఆధారంగా ఫెసిలిటేటర్ చెప్పవలసిన విషయాలు:**

* ఆడవాళ్ళు ముఖ్యంగా తిండిగింజల బాధ్యత, పొయ్యిలో కట్టెలు, పశువులకు మేత ఇతరాలు
* ఇంటి అవసరాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు
* మగవారు ఏ పంట వేస్తే ఎక్కువ ఆదాయం వస్తుందో అని ఆలోచన చేస్తారు
* సిఎల్‌డిపి కార్యక్రమంలో ఇంటి అవసరాల దృష్ట్యా ప్రణాళిక జరగాలని మూల సూత్రాలు తెలియ చెబుతున్నాయి
* ఆడవారు, మగవారు కలిసి సిఐజిలో సభ్యులుగా వుండాలి
* సిఐజిలో మహిళలు నిర్ణయాధికారం, నాయకత్వం, ఆర్థిక అంశాల బాధ్యతలు మహిళలు తీసుకోవడానికి చొరవ చూపేటట్లు ఫెసిలిటేట్ చేయాలి
* పారా వర్కర్లు ఎక్కువగా మహిళలు ఉండేటట్లు చూడాలి
* జెండరు అనగా కేవలం ఆడ, మగ అన్న తేడ కాదు. ఆడ, మగవాళ్ళ మధ్య, కులాల వారీగా, అధికార

సంబంధాల పరంగా తేడాలు చూడాలి.

* వాగులు, వంకల అభివృద్ధి, జీవావరణ అభివృద్ధి (బయోమాస్), భూమి ఉత్పాదకత, బంజరు భూములను సాగులోకి తీసుకురావటం, హార్టికల్చర్, బ్లాక్ ప్లాంటేషన్ అభివృద్ధి, పశు సంపద అభివృద్ధి, సాగునీటి అభివృద్ధి, ఇతర అంశాల గురించి క్షుణ్ణంగా వివరించాలి.
* మహిళల అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి ముఖ్యంగా ప్రణాళిక ప్రక్రియలో ఈ విధమైన విషయాలు చెప్పి సెషన్ ముగించాలి.

**ముఖ్య ప్రశ్నలు:**

1 సమగ్ర భూ అభివృద్ధి పథకంలో వ్యూహాత్మక అవకాశాలు - జెండరు దృక్పధం అర్ధమైందా లేదా?

2 సమగ్ర భూ అభివృద్ధి పథకం ప్రణాళిక తయారీలో ఏ ఏ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనేది అర్ధమైందా?

ఈ ప్రశ్నలతో చర్చించి ముగించాలి.

**ఊ. రైతు వారి ప్రణాళిక**

**పద్ధతి: ఈ సమస్యలు తీరేదెలా కేస్‌స్టడీ విశ్లేషణ**

**సమయం: 1గంట**

**కావలసిన మెటీరియల్: కేస్‌స్టడీ, జీవనోపాధుల విశ్లేషణ, దశల వారీ ప్రణాళిక పుస్తకం, ప్రణాళిక ఫార్మాట్లు**

**ప్రక్రియ:**

* రైతు వారి ప్రణాళిక విషయాలు తెలియ చేయడానికి నాలుగు గ్రూపులలో 'ఈ సమస్య తీరెదెలా' కేస్‌స్టడీని విశ్లేషణ చేసి దాని నుండి ముఖ్యంగా ఎటువంటి సమాచారాన్ని రైతు దగ్గర నుండి సేకరించాలి, దాని ఆవశ్యకత, ప్రాధాన్యత సేకరించే విధానం గురించి తెలియ చెప్పాలి. తరువాత (పార్టు - 3, ప్లాట్ల వారీ యాక్షన్ ప్లాన్ ), రైతు వారి ప్రణాళిక బుక్‌లెట్ ఇచ్చి అది ఏ విధంగా పూర్తి చేయాలో వివరించాలి. తరువాత ప్రణాళిక క్రోడీకరణ గురించి తెలియచేయాలి.
* ఇప్పటివరకు తయారు చేసిన పార్టు -1 జీవనోపాధుల విశ్లేషణ, పార్టు -2 గ్రూపు చర్చ, పార్టు -3 ప్లాట్ల వారీ యాక్షన్ ప్లాన్, రైతు వారి ప్రణాళికలను క్రోడీకరణ చేసి గ్రూపు వారీ సమగ్ర ప్రణాళిక రూపొందించే విధానం గురించి తెలియచేయాలి.
* జీవనోపాధుల విశ్లేషణ దగ్గర నుండి ప్రణాళిక క్రోడీకరణ వరకు చెప్పిన విషయాలను సమీక్షించి సభ్యులకు వచ్చిన అనుమానాన్ని తీర్చి అన్ని విషయాలను అర్ధం చేసుకున్నారా లేదా తెలుసుకొని సెషన్ ముగించాలి.

**ముఖ్య ప్రశ్నలు:**

1 మూడు రకాల ప్రణాళిక ఫార్మాట్లు పూర్తి చేయటం తెలిసిందా?

## సెషన్ -7

**విషయం:** **అమలు దశలో కూలి ప్రణాళిక తయారీ**

**పద్ధతి:** **లెక్చర్**

**సమయం:** **30 నిమిషాలు**

**విషయ వివరణ:**

* ముందుగా ఉమ్మడి ప్రయోజనాల బృందం సభ్యులతో కలిసి సంవత్సరం మొత్తంలో వారికి ఉపాధి ఉన్న రోజులు ఎన్ని, ఉపాధి లేని రోజులు ఎన్నో గుర్తించాలి
* ఒకే సమయంలో ఉపాధి అవసరం ఉన్న వారిని, ఒకే రకం పని చేయగలిగిన వారిని వారి వీలుని బట్టి చిన్న చిన్న బృందాలుగా చేసి ఒకరు / ఇద్దరు ప్రతినిధులను ఎన్నుకోవాలి
* ఏ సమయంలో ఎంతమంది ఏ పని చేయాలో ఆ పనికి వచ్చే అంచనా కూలి మొదలైన వివరాలతో బృందాల వారీగా ప్రణాళిక చేయాలి

**కొన్ని ప్రశ్నలు:**

* ఎంతమందికి, ఏ నెలలో, ఎన్ని రోజులు ఉపాధి అవకాశాలు లేవు
* ఏ ఏ పనులు గుర్తించారు? ఏ కాలంలో ఏ పనులు అనుకూలం
* మొత్తం సంవత్సరంలో ఏ ఏ పనులకు, ఏ ఏ సమయంలో ఎంతమంది పనులు చేయటానికి సిద్ధంగా ఉన్నారు? ఎంతమంది అవసరం?

**రీడింగ్ మెటీరియల్:**

1 అమలు చేసే ప్రక్రియలో కూలి ప్రణాళిక తయారీపై నోట్, గ్రూపు సభ్యులకు కూలి ప్రణాళిక తయారి గురించి వివరించి అందరికి బ్రోచర్ ఇచ్చి చదివించి ముగించాలి.

**ముఖ్య ప్రశ్నలు:**

1 కూలి ప్రణాళిక విధానం తెలుసుకున్నారా?

# సెషన్ -8

**విషయం:** వ్యవస్థాగత ఏర్పాట్లు పాత్రలు, బాధ్యతలు

**పద్ధతి:** విజువలైజేషన్ / లెక్చర్

**ఉద్దేశం:** రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ స్థాయిలలో సంస్థాగత ఏర్పాట్లపై అవగాహన

**కావలసిన మెటీరియల్:** చార్టులు, మార్కర్లు

**సమయం:** 45 నిమిషాలు

## వ్యవస్థాగత ఏర్పాట్లు:



**రాష్ట్రస్థాయి:**

వెలుగు, నాబార్డు, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, ఇక్రిసాట్, క్రీడ, అగ్రికల్చర్ విశ్వవిద్యాలయం, కెవికె, ఎసైన్డ్ భూముల అభివృద్ధి, గ్రామీణ అభివృద్ధిలో భాగంగా వున్న సంస్థల సమన్వయంతో సిఆర్‌డి పథకం అమలు బాధ్యత తీసుకుంటుంది.

**రాష్ట్రస్థాయి రిసోర్సు గ్రూపు:**

* సమగ్ర భూముల అభివృద్ధి పథకానికి సహకరించడానికి రాష్ట్రంలోని కొంతమంది వ్యక్తులు, వివిధ సంస్థలకు (ఎన్‌జిఓ) ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధులతో ఒక రాష్ట్ర స్థాయి రిసోర్సు గ్రూపు ఏర్పడింది.
* వారు సహకారం అందించే మార్గాలు
* అనుభవాలను, ప్రత్యేకతలను పంచుకోవడం
* పాలసీ రూపొందించడంలో వ్యూహాలను, దిశ నిర్దేశంను అందించటం
* శక్తి సామర్థ్యాలను పెంపొందించడానికి కావలసిన వ్యూహాలను అందించడం
* నూతన పంథాలో ప్రాజెక్టును అమలు చేయడానికి స్వచ్ఛంద సంస్థలను ఎంపిక చేయడం
* పర్యవేక్షణ, ఫీడ్‌బ్యాక్ అందించటం
* ప్రాజెక్టుకు అవసరమైన ఇతర అవసరాలను అందించుట
* ప్రాజెక్టులో సాధించిన ప్రగతి, ప్రక్రియను సమీక్షించటానికి మూడు నెలలకు ఒకసారి సమావేశమవుతుంది. దీనికి సిఆర్‌డి కన్వీనర్‌గా వుంటారు.

**జిల్లా స్థాయి:**

* కలెక్టరు ప్రాజెక్టు అమలులో పూర్తి బాధ్యత వహిస్తాడు
* డిడబ్ల్యుఎంఎ ఒక నోడల్ ఏజన్సీగా పనిచేస్తుంది
* కార్యక్రమానికి సహకరించడానికి, పర్యవేక్షణ చేయడానికి అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్, డిడబ్ల్యుఎంఎ నుండి వుంటారు.

## జిల్లాస్థాయి స్టీరింగ్ కమిటీ:

**కమిటీ ఏర్పాటు:**

* కార్యక్రమానికి సంబంధించిన ప్రభుత్వ సంస్థలు, పేరున్న స్వచ్ఛంద సంస్థలు, అకాడమిక్ సంస్థలు ప్రతినిధులతో కలిసి జిల్లా స్థాయి స్టీరింగ్ ఏర్పడుతుంది.
* కనీసం స్వచ్ఛంద సంస్థల నుండి కనీసం ఐదుమంది ప్రతినిధులు ఈ కమిటీలో సభ్యులుగా వుండాలి
* జిల్లా కలెక్టరు సమావేశానికి అధ్యక్షత వహిస్తారు
* సమావేశానికి కన్వీనరుగా డిడబ్ల్యుఎంఎ వుంటుంది
* సమావేశం మూడు నెలలకొకసారి జరగాలి
* ఈ కమిటీ కార్యక్రమానికి మేధో బృందంగా పనిచేస్తుంది
* జిల్లా స్థాయిలో పనిచేస్తున్న ప్రజా సంఘాలు వ్యవసాయ వృత్తిదారుల సంఘాలు, భూమి సమస్యలపై పనిచేస్తున్న కార్యకర్తలను ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశానికి పిలవవచ్చు

## ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఏజెన్సీ

* జిల్లాలో జోనుల వారీగా వివిధ జోనులలో పనిచేస్తున్న ప్రభుత్వ సంస్థలు, వెలుగు, ఎస్సీ కార్పోరేషన్, బిసి కార్పోరేషన్ ఒక ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ ఏజెన్సీగా ఏర్పడతాయి
* పిఎంఏ కింద అనేక పిఎఫ్‌టిలు ఉంటాయి. పిఎఫ్‌టి కోఆర్డినేటర్ బాధ్యత వహిస్తాడు.
* ఏదైనా ఒక స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు పూర్తి కాలం సిఐజి ద్వారా హ్యాండ్ హోల్డింగ్ సపోర్టు అందించగలిగితే అటువంటి సంస్థని కూడా పిఎంఇగా గుర్తించవచ్చు. (స్వచ్ఛంద సంస్థలకున్న అనుభవం ఇతర విషయాలను పరిశీలించిన తరువాత)

**పిఎఫ్‌టి: (ప్రాజెక్టు ఫెసిలిటేషన్ టీం):**

* మండల స్థాయిలో ప్రాజెక్టు ఫెసిలిటేషన్ టీంను డిడబ్ల్యుఎం ప్రాజెక్టు డైరెక్టర్ సహాయంతో జిల్లా కలెక్టర్ గుర్తించి ఏర్పాటు చేస్తాడు. దీనిలో అనుభవజ్ఞులు భాగస్వామ్య ప్రక్రియతోను సంఘాల స్థాయి వరకు పెంపొందించే నిష్ణాతులు ఈ టీంలో వుంటారు. పిఎఫ్‌టికి కావలసిన శక్తి సామర్థ్యాలను అందాయో లేదా చూసే బాధ్యత డిడబ్ల్యుఎంఎ వారిది.
* పిఎఫ్‌టి ఒక కోఆర్డినేటర్‌ని డిడబ్ల్యుఎం పిడి సహాయంతో కలెక్టరు నియమిస్తారు.
* పిఎఫ్‌టి కోఆర్డినేటర్ మండల స్థాయిలో పనిచేస్తాడు. పిఎఫ్‌టి సభ్యుల మధ్య సమన్వయం అలాగే వారి అనుభవాలను గ్రామస్థాయికి చేరేటట్లు బాధ్యత వహిస్తాడు.
* మండల స్థాయిలో సిఎల్‌డిపి యొక్క కార్యక్రమాలను అమలు చేసే బాధ్యత పిఎఫ్‌టి కోఆర్డినేటర్‌ది.
* గ్రామస్థాయిలో వ్యవస్థాగత ఏర్పాట్లు:
* 25 నుండి 50 ఎకరాల వరకు ఉన్న ఎసైన్డ్ భూమిపై ఆధారపడిన కుటుంబాలు గుర్తించి వాటి సభ్యులను సంఖ్యను బట్టి ఒక గ్రూపుగా ఏర్పాటు చేయాలి. వీటినే కామన్ ఇంట్రెస్టెడ్‌గ్రూపు (సిఐజి)గా పిలుస్తాం.

**ప్రాజెక్టు అమలు చేయు సంస్థ (గ్రామసంఘం):**

* గ్రామ స్థాయిలో పిఐఏగా విఓ పనిచేస్తుంది. ప్రాజెక్టు ప్రపోజల్‌ని సిఐజి నుండి డిడబ్ల్యుఎంఎకి పంపడం, డిడబ్ల్యుఎంఎ/పిఎంఎ నుండి నిధుల విడుదల కోసం ప్రయత్నించడం నిధులు అందుకొని సిఐజిలకు ఇవ్వడం
* పుస్తకాలను నిర్వహించడం
* ప్రగతిని పర్యవేక్షించడం, కావలసిన సహాయ సహకారాలను అందించడం

ఫెసిలిటేటర్ ఈ సెషన్‌కు ముందుగా చేయాల్సిన పని:

* చార్టులపై / కార్డులపై ముందుగా అన్ని స్థాయిలలో వ్యవస్థలన్ని కార్డులపై రాసి పెట్టుకోవాలి
* ప్రతి వ్యవస్థ ఏర్పాటు విధానం కూడా వేరే కార్డు లేదా / చార్టుపై రాసి పెట్టుకోవాలి
* ఒక్కొక్క వ్యవస్థ యొక్క బాధ్యతలను చార్టులపై రాసి పెట్టుకోవాలి
* ప్రతి వ్యవస్థ ఏర్పాటు విధానం కూడా వేరే కార్డు లేదా / చార్టులు రాసి పెట్టుకోవాలి
* ఒక్కొక్క వ్యవస్థ యొక్క బాధ్యతలను చార్టులపై రాసి పెట్టుకోవాలి
* ఈ సెసన్ గురించి సభ్యులకు చెప్పేటప్పుడు రాసిపెట్టుకున్న కార్డులతో ముందుగా రాష్ట్రస్థాయిలోని వ్యవస్థలు చెప్పాలి
* ఆ కార్డు పక్కనే - ఏర్పాటు విధానం - బాధ్యతలు పెట్టి ఒక రూపం తయారు చేసి ఒక్కొక్క స్థాయిలో వ్యవస్థలు, ఏర్పాటు విధానం, బాధ్యతలు గురించి తెలియచేయాలి.

**సిఐజి ఏర్పాటు - సభ్యులు:**

* ఈ గ్రూపులు ఎస్‌హెచ్‌జి మాదిరిగా పొదుపులు చేసుకోవచ్చు
* వినియోగదారుల బృందాల మాదిరిగా భూమి సంరక్షణ పనులు, అభివృద్ధి, యాజమాన్యం చేసుకోవాలి
* ఈ గ్రూపులో స్త్రీలు, పురుషులు సభ్యులుగా వుండాలి
* సిఐజిలో నాయకులకు, సభ్యులకు మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి
* నిర్ణయాధికారంలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి (ఉదా: పంటలు, మొక్కల పనిలో)
* ఒకవేళ గ్రామస్థాయిలో కోఆపరేటివ్ జాయింట్ ఫామింగ్ సొసైటీ
* సిజెఎఫ్‌ఎస్‌లు ఏర్పడి సక్రమంగా పనిచేస్తు వుంటే సిఎల్‌డిపి నుండి నేరుగా నిధులు పొందవచ్చు

**పారా వర్కర్లు:**

* సుమారుగా 100 ఎకరాలు ఎసైన్డ్ భూమికి ఇద్దరిని పారా వర్కర్లుగా నియమిస్తారు. వారిని స్థానిక యువతీ యువకుల నుండి ఎంపిక చేస్తారు
* పారా వర్కర్ల పాత్రలు, బాధ్యతలు గుర్తించి విఓలకు సిఐజియుజి వివరించి వారు పారా వర్కర్లని గుర్తించే విధంగా ప్రోత్సహించాలి.
* గ్రామస్థాయిలోను, సిఐజి స్థాయిలోను పారా వర్కర్లు సిఎల్‌డిపి కార్యక్రమాలకు ముఖ్య సహాయకునిగా ఉంటాడు
* పారా వర్కర్లుకి నెలవారీ వేతనం కంటే పనిని బట్టి గౌరవ వేతనం ఉండాలి

**ముఖ్యప్రశ్నలు:**

1 రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి, గ్రామస్థాయి వ్యవస్థాగత ఏర్పాట్లు ఏమిటి?

ఫెసిలిటేటర్ పై ప్రశ్నని అందరిని అడిగి కొంత చర్చ చేసి సెషన్ ముగించాలి.

## సెషన్ - 9

**విషయం:** **సమగ్ర భూ అభివృద్ధి పథకంలో చేయదగినవి, చేయకూడనివి**

**ఉద్దేశం:** **సమగ్ర భూ అభివృద్ధి పథకంలో చేయగలిగిన పనులు, చేయకూడని పనులు గురించి తెలుసుకోవడం**

**సమయం:** **1గంట**

**పద్ధతి:** **బొమ్మ, బొరుసా**

**కావలసిన మెటీరియల్:** **సిడి సెట్లు, చేయదగినవి, చేయకూడనివి పై బ్రోచరు**

**ప్రక్రియ:**

* గ్రూపు సభ్యులను చిన్న గ్రూపులుగా చేసి ఒక్కొక్క గ్రూపునకు ఒక్కొక్క సిడి సెట్లు ఇచ్చి చర్చించమని చెప్పాలి. ఏది సిఎల్‌డిపిలో చేయదగినది, ఏది చేయకూడనిది? చేయదగినది అయితే ఎందుకు చేయదగిన పని అనుకుంటున్నారు, చేయకూడనిది అయితే ఎందుకు చేయకూడనిది అనుకుంటున్నారు? చర్చ చేయమని చెప్పి తరువాత ప్రజంటేషన్స్ చేయాలి.
* ప్రజంటేషన్స్ అయిన తరువాత ఫెసిలిటేటర్ చేయదగినవి చేయకూడనివి చెప్పి దానిపై ఉన్న బ్రోచర్ ఇచ్చి చదివించి అర్ధమయ్యేలా తెలియచెప్పాలి.

# సెషన్ - 10

**విషయం:** సిఎల్‌డిపిలో నిధులు

**సమయం:** 1 గంట

**పద్ధతి:** లెక్చర్ / చర్చ

**కావలసిన మెటీరియల్:** చార్టులు, మార్కర్లు

**రీడింగ్ మెటీరియల్:** సిఎల్‌డిపిలో నిధుల వినియోగంపై బ్రోచరు

**వివరించాల్సిన విషయం:**

| క్ర.స. | అంశాలు | మొత్తం బడ్జెట్‌లో శాతం |
|---|---|---|
| 1 | **గ్రాంటు రూపేణా:** భూమి, సహజ వనరుల అభివృద్ధి | |
| అ | చిక్కులు / అవరోధాలు తొలగించటం | 74.00 శాతం |
| ఆ | భూమి, సహజ వనరుల అభివృద్ధి | |
| ఇ | గ్రూపు ఆధార నీటి వనరులు - సాగునీటి అభివృద్ధి | |
| 2 | **రివాల్వింగ్ నిధి:** సామాజిక జీవనోపాధుల మౌలిక సౌకర్యాల నిధి | 20 శాతం |
| అ | ఉత్పాదకత పెంపుదల | |
| **ఆ** | సహజ వనరుల ఆధార వ్యవసాయేతర జీవనోపాధుల ప్రోత్సాహం | **9.4 శాతం** |
| ఎ | **ప్రాజెక్టు కార్యకలాపాలకు (1+2 కలిపి)** | **94 శాతం** |
| 3 | శక్తి సామర్థ్యాల పెంపుదల, పర్యవేక్షణ, మూల్యాంకనం | 4.5 శాతం |
| 4 | సర్వే & ఇన్వెస్టిగేషన్ | 1.5 శాతం |
| **బి** | **ప్రాజెక్టు సహాయ కార్యకలాపాలు (3+4 కలిపి)** | **6 శాతం** |
| | **మొత్తం** | **100 శాతం** |

ఒక్కొక్క అంశాన్ని వివరించి దానికి కేటాయించిన బడ్జెట్ గురించి వివరంగా చెప్పాలి. సిఎల్‌డిపి నిధుల వినియోగం గురించి వివరణ ఇచ్చి సెషన్ ముగించాలి

**ముఖ్య ప్రశ్నలు:**

1 సిఎల్‌డిపిలో దేనికి ఎంత కేటాయించారు

# సెషన్ - 11

**విషయం:** కార్యక్రమ క్రోడీకరణ, ఫీడ్‌బ్యాక్, ముగింపు

**సమయం:** 1గంట : **పద్ధతి:** ప్లీనరి

**కావలసిన మెటీరియల్:** ఫీడ్‌బ్యాక్ షీట్లు, తెల్ల కాగితాలు

**ప్రక్రియ:** గ్రూపు సభ్యులందరిని ప్రశ్నిస్తూ అడుగుతూ కార్యక్రమాన్ని క్రోడీకరణ చేయాలి తరువాత అందరికి ఫీడ్‌బ్యాక్ షీట్లు ఇచ్చి ఫీడ్‌బ్యాక్ తీసుకొని గ్రూపు సభ్యులందరికి కృతజ్ఞతలు చెప్పి కార్యక్రమాన్ని ముగించాలి.

- - -